జానపదుల్ని బతకనివ్వండి

ప్రభుత్వాలు వారిని ఆర్థికంగా ఆదుకోవాలి

అన్నమయ్య సమానత్వ స్ఫూర్తి కొనసాగాలి ఆయన ఇల్లు, గుడి, మండపాల్ని పునర్నిర్మించాలి 'నవతెలంగాణ'తో అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి విజయశంకర స్వామి

జానపద కళాకారుల్ని ప్రభుత్వాలు ఆర్థికంగా ఆదుకోవాలనీ, కళా సంస్కృతుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి విజయశంకర స్వామి కోరారు. హిందూ ధర్మంలో తాళ్లపాక అన్నమాచార్య సమానత్వ స్ఫూర్తి కొనసాగాలని ఆకాంక్షిస్తున్న ఆయనతో 'నవతెలంగాణ' ప్రత్యేక ఇంటర్వ్యూ...

నవతెలంగాణ- మీరేదో రథయాత్ర చేస్తున్నారు... ఏంటి దాని లక్ష్యం?

స్వామి : తిరుమల కొండపై 2003లో తాళ్లపాక అన్నమాచార్య ఇంటినీ, ఆయన పూజా మందిరం, స్వహస్తాలతో పూజించిన ఆంజనేయస్వామి గుడిని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు కూల్చివేశారు. ఇది వేంకటేశ్వరస్వామి భక్తుల మనోభావాల్ని తీవ్రంగా గాయపరిచింది. అప్పట్లో వాటిని పునర్నిర్మిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు ఎలాంటి పురోగతి లేదు. టీటీడీ, ఆంధ్రప్రదేశ్ దేవాదాయ, ధర్మాదాయ శాఖపై ఒత్తిడి పెంచేందుకు అన్నమయ్య గృహ సాధన చైతన్య రథయాత్ర ప్రారంభించాం. ఇప్పటికి 6వేల కిలోమీటర్లు తిరిగాం. ఈ ఏడాది డిసెంబర్ 25 నాటికి మరో 4వేల కి.మీ., తిరగాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

ప్రజల నుంచి స్పందన ఎలా ఉంది?

మేం ఊహించిన దానికంటే అద్భుత స్పందన వస్తున్నది. మాకు మద్దతుగా నిలుస్తున్నారు. అన్నమయ్య గృహ సాధన కోసం ఈ యాత్రలో 10 లక్షల సంతకాలు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికే 11.50 లక్షలమంది సంతకాలు చేశారు.

అన్నమయ్య ఇల్లు, మండపం, మందిరం పునర్నిర్మాణం చేస్తే, దానివల్ల ప్రజలకు ఒనగూరే ప్రయోజనం ఏముంది?

అన్నమయ్య వ్యక్తి కాదు. ఆయనో ఆధ్యాత్మిక సమతా శక్తి. బ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొక్కటే...అంటూ అప్పట్లోనే పండితుడినీ, ఛండాలుడిని సమదృష్టితో చూసిన గొప్ప మానవతా మూర్తి. అవే పరిస్థితులు అప్పుడు, ఇప్పుడూ ఒకేలా ఉన్నాయి. అందువల్ల సమాజ మార్పు అనివార్యం. ఆయన రాసిన 32 వేల కీర్తనలను జానపద కళాకారులు ప్రచారం చేస్తున్నారు. ఆ కీర్తనలతో కోట్ల మంది ప్రజలు ఆధ్యాత్మిక సమతా స్ఫూర్తి పొందుతున్నారు. వీటన్నింటికీ ఓ కేంద్రం అవసరం. అది అన్నమయ్య నివసించిన, ప్రార్థించిన, పూజించిన మందిరాల సముదాయమే సరైన ప్రాంతం. అందుకే పునర్నిర్మాణాన్ని మేం బలంగా కోరుకుంటున్నాం.

అన్నమయ్య కుటుంబ వారసులు ఉన్నారుగా... వారికి లేని కాంక్ష మీకెందుకు?

వారు కూడా నా యాత్రకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారు. టీటీడీ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ అన్నమయ్య నివాస గృహాన్ని భౌతిక వస్తువుగానే చూస్తున్నాయి. ఆయన కీర్తనల ద్వారా స్ఫూర్తి పొంది, భావి తరాలకు దాన్ని అందించాలనే కాంక్షతోనే ఈ యాత్రను చేపట్టాం. అన్నమయ్య భావజాలాన్ని స్వీకరించిన ఎవరైనా ఆ బాధ్యతలు స్వీకరించొచ్చు.

అన్నమయ్య కీర్తనల ప్రచారంలో ప్రభుత్వాల పాత్ర ఎలా ఉంది?

ప్రభుత్వాల పాత్ర చాలా పరిమితంగా ఉంది. దాన్ని విస్తరించాలి. జానపద, సంప్రదాయ నృత్య కళల ద్వారానే హిందుత్వ ప్రచారం జరుగుతుంది. అలాంటి కళాకారులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి. ప్రతి దేవస్థానంలోనూ అన్నమయ్య నృత్య కళారాధన వేదికలు ఏర్పాటు చేయాలి. కళాకారులకు నెలవారీ నగదు ప్రోత్సాహకం, ఉచిత వసతి, భోజనం ఇతర సౌకర్యాలు కల్పించాలి. తెలంగాణలో కొద్ది మంది కళాకారులనే ఇక్కడి ప్రభుత్వం ఆదరిస్తున్నది. దేవాదాయశాఖ ఆదాయాన్ని ఇలాంటి కళాకారుల కోసం ఖర్చుచేయాలి. కళా గురువుల వ్యవస్థకు అవసరమైన విధివిధానాలు రూపొందించి, ఆర్థిక తోడ్పాటునివ్వాలి.

ముఖాముఖి

భవిష్యత్ కార్యాచరణ ఏంటి?

మే నెలలో అన్నమయ్య జయంతిని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో అన్నమయ్య కళాక్షేత్రం, కోవిదా సహ్నాదలా ఫౌండేషన్, చినుకు కల్చరల్ సొసైటీల సంయుక్తాధ్వరంలో ఘనంగా నిర్వహించాలని నిర్ణయించాం. అక్కడ సాంస్కృతిక సమ్మేళనాలు, ప్రవచనాలు, గురువులకు సన్మానాలు వంటివి ఉంటాయి. అన్నమయ్య చెప్పిన సమాజ సమానత్వ భావనను ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తాం.

మే నెలలో అన్నమయ్య జయంతిని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో అన్నమయ్య కళాక్షేత్రం, కోవిదా సహ్నాదలా ఫౌండేషన్, చినుకు కల్చరల్ సొసైటీల సంయుక్తాధ్వరంలో ఘనంగా నిర్వహించాలని నిర్ణయించాం. అక్కడ సాంస్కృతిక సమ్మేళనాలు, ప్రవచనాలు, గురువులకు సన్మానాలు వంటివి ఉంటాయి. అన్నమయ్య చెప్పిన సమాజ సమానత్వ భావనను ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తాం.

హుస్నాబాద్‌లో నాటుబాంబుల కలకలం

- బస్టాండ్‌లో తోపుడుబండి తాకడంతో పేలిన బాంబు
- కార్మికునికి తప్పిన ప్రాణాపాయం
- ఐదు బాంబులను స్వాధీనం చేసుకున్న పోలీసులు
- విచారణ జరుపుతున్న పోలీసులు

నవతెలంగాణ-హుస్నాబాద్

సిద్దిపేట జిల్లా మండల కేంద్రమైన హుస్నాబాద్‌లో నాటు బాంబులు కలకలం రేపాయి. మంగళవారం ఉదయం హుస్నాబాద్ బస్టాండ్‌లో బాంబు పేలడంతో అందరూ ఉలిక్కిపడ్డారు. పార్సిళ్లు తీసుకెళ్లేందుకు వచ్చిన తోపుడుబండి తాకడంతో ఒక్కసారిగా బాంబు పేలింది. బాంబు పేలినట్టు గుర్తించిన ఆర్టీసీ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. ఏసీపీ వాసాల సతీశ్ ఆధ్వర్యంలో పోలీసులు హుటాహుటిన రంగంలోకి దిగి బాంబుస్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. ఐదు నాటు బాంబులను స్వాధీనం చేసుకున్నారు. ఈ నాటుబాంబులు ఇక్కడికి ఎలా వచ్చాయని ఆరా తీస్తున్నారు. బస్టాండ్‌లోని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తున్నారు. వారం రోజుల కిందట కూడా ఒక బాంబు పేలిందని ఆర్టీసీ సిబ్బంది చెబుతున్నారు. అయితే ఎవరో టపాకాయలు కాల్చారేమోనని అనుకున్నామంటున్నారు. కాగా, బస్టాండ్‌లో దొరికిన నాటుబాంబులు అడవిపందులను చంపేందుకు ఉపయోగిస్తారని స్థానికులు చెబుతున్నారు. ఈ ప్రాంతంలో అడవిపందులతో పాటు ఊరపందులను ఇలాంటి బాంబులతోనే చంపుతారంటున్నారు. అయితే బస్టాండ్‌లో ఎందుకు పడేశారనే అనుమానాలు వస్తున్నాయి. హుస్నాబాద్‌లో పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్నప్పుడు పట్టుబడతామేమోననే భయంతోనే ఎవరో బస్టాండ్‌లోని నిర్జన ప్రదేశంలో బాంబులను పడేసి ఉంటారని భావిస్తున్నారు.

రెడ్యా నాయక్ సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ సీజీఎం ప్రభాకర్

నవతెలంగాణ- ముషీరాబాద్

నవ తెలంగాణ సంస్థకు రెడ్యా నాయక్ అందించిన సేవలు చిరస్మరణీయమని నవ తెలంగాణ చీఫ్ జనరల్ మేనేజర్ ప్రభాకర్ అన్నారు. రెండ్రోజుల కిందట అనారోగ్యంతో మృతిచెందిన నవతెలంగాణ సీనియర్ అకౌంటెంట్ రెడ్యానాయక్ సంస్మరణ సభ మంగళవారం నవ తెలంగాణ హెడ్ ఆఫీస్(ఎం.హెచ్ భవన్)లో ప్రింటింగ్ జనరల్ మేనేజర్ రఘు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీజీఎం ప్రభాకర్, ఎడిటర్ సుధా భాస్కర్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా సీజీఎం ప్రభాకర్ మాట్లాడుతూ.. 1996 నుంచి క్యాషియర్‌గా, సీనియర్ అకౌంటెంట్‌గా రెడ్యానాయక్ సంస్థలో పని చేశారని చెప్పారు. నవతెలంగాణ సంస్థ పట్ల ఆయన అంకిత భావంతో పనిచేసినట్లు కొనియాడారు. ప్రతి అంశం పట్ల జవాబుదారీగా వ్యవహరించేవారని తెలిపారు. ఎడిటర్ సుధా భాస్కర్ మాట్లాడుతూ.. దాదాపు 26 సంవత్సరాలపాటు సంస్థకు సేవలు అందించిన రెడ్యా నాయక్ అకాలమరణం నవతెలంగాణకు తీరని లోటన్నారు. ఆరోగ్య సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని సిబ్బందికి సూచించారు. రెడ్యా నాయక్ ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఆయన కుటుంబానికి తీరని నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సిబ్బందీ మనకు అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్లు ఆర్.వాసు, శశి, వెంకటేష్, నరేందర్ రెడ్డి, మేనేజర్లు ఉపేందర్, గురు దీప్, రేణుక, ఎడిటోరియల్ బోర్డు సభ్యులు వేణు, సంస్థ ఉద్యోగులు పాల్గొని రెడ్యా నాయక్‌కు నివాళులర్పించారు.

ఆర్టీసీ పరిరక్షించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిదే

- కార్మిక సంఘాలను పునరుద్ధరించాలి
- సమస్యలు పరిష్కారం కాకపోతే మరోసారి దీక్షకు సిద్ధం : ఈయూ రాష్ట్ర కౌన్సిల్‌లో కూనంనేని

టీఎస్ఆర్టీసీ ఎంప్లాయీస్ కౌన్సిల్ సమావేశమంలో మాట్లాడుతున్న కూనంనేని

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఆర్టీసీని పరిరక్షించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి కేసీఆర్‌పైన్నే ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. కార్మిక సంఘాల కార్యకలాపాలకు అనుమతించాలనీ, బకాయి ఉన్న పేస్కేల్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్ ఎల్‌బీనగర్‌లో నిర్వహించిన టీఎస్ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశమంలో కూనంనేని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వంతో సీఎం కేసీఆర్ పోరాడుతున్నారని చెప్పారు. కేంద్ర ప్రయివేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఆయనపైన్నే టీఎస్ఆర్‌టీసీని కూడా పరిరక్షించాల్సిన బాధ్యత ఉన్నదని స్పష్టం చేశారు. మునుగోడు ఉపఎన్నిక సందర్భంగా సీపీఐ మద్దతు కోరినప్పుడు ఇదే అంశాన్ని స్పష్టం చేశామనీ, అందుకు ఆయన అంగీకరించారని చెప్పారు. ఇప్పటికే సగం డిమాండ్ పరిష్కరించారనీ, మిగతా సగం కూడా పరిష్కారమవుతుందని భావిస్తున్నట్టు తెలిపారు. వాటిలో ముఖ్యమైనవి ఆర్‌టీసీలో కార్మిక సంఘాల కార్యకలాపాలను అనుమతించడం, రెండు సార్లు బకాయి ఉన్న పీఆర్‌సీ అమలు చేయాలని కోరారు. కార్మిక సంఘాలు పెట్టుకోగా అనేది చట్టం కల్పించిన హక్కు అని చెప్పారు. మునుగోడు ఉప ఎన్నిక సమయంలోనే ఆర్టీసీ పేస్కేల్‌కు సంబంధించి ఎన్నికల కమిషన్ రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసిందని గుర్తు చేశారు. ఆర్టీసీలో అన్ని సంఘాలకు తల్లి సంఘం ఎంప్లాయీస్ యూనియన్ అనీ, ఆర్టీసీ పుట్టక ముందే ఈ యూనియన్ పుట్టిందన్నారు. ఇక్కడ ఎన్ని సంఘాల ఉన్నప్పటికీ సంస్థను, ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడుతున్నది ఎంప్లాయీస్ యూనియన్ మాత్రమేనని స్పష్టం చేశారు. ఎవరు అధికారంలో ఉంటే వారికి అనుకూలంగా ఎన్ఎంయూ రంగుల మార్చేదనీ, కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ నాయకుడే అధ్యక్షుడిగా ఉన్నారని గుర్తు చేశారు. తర్వాత తెలంగాణలో టీఎంయూగా మారి అధికార పార్టీకి అనుబంధంగా మారిందని విమర్శించారు. కానీ అదిరింపులు, బెదిరింపులకు లొంగకుండా, కేసులు, సస్పెన్షన్లకు భయపడకుండా నడుస్తున్న సంఘం ఎంప్లాయీస్ యూనియన్ అని చెప్పారు. గతేడాది యూనియన్ నాయకుడు రాజిరెడ్డిని యాజమాన్యం సస్పెండ్ చేయాలని చూస్తే తామంతా అండగా నిలిచామన్నారు. ఆర్టీసీతో కమ్యూనిస్టు పార్టీది పేగు బంధమనీ, కార్మికుల సమస్యలు, హక్కులు, పోరాటాలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ గౌరవాధ్యక్షులు వీఎన్ బోస్, అధ్యక్షులు ఎస్.బాబు, కె.రాజిరెడ్డి, పద్మాకర్ తదితరులు ప్రసంగించారు.

అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎం.పద్మ, పి.జయలక్ష్మి

నవతెలంగాణ - భువనగిరి

అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయు) రాష్ట్ర నాలుగో మహాసభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మహాసభ ఈ నెల 20, 21 తేదీల్లో యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరిలో జరిగిన విషయం విదితమే. ఈ సందర్భంగా 65 మందితో నూతన కమిటీ ఎన్నికైంది. రాష్ట్ర అధ్యక్షులుగా ఎం.పద్మ (సిద్దిపేట), ప్రధాన కార్యదర్శిగా పి.జయలక్ష్మి (రాష్ట్ర కేంద్రం), కోశాధికారిగా కె.సునీత (ఆదిలాబాద్) ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఈ.వెంకటమ్మ (భద్రాద్రి కొత్తగూడెం), జి.జ్యోతి (పెద్దపల్లి), ఏమెలమ్మ (గద్వాల), జి.కవిత (రంగారెడ్డి), టి.పార్వతి (నాగర్ కర్నూల్), డి.సునీత (ఆదిలాబాద్), కోటేశ్వరి (ఖమ్మం), సహాయ కార్యదర్శులుగా జి.పద్మ (భద్రాద్రి కొత్తగూడెం), పి.మంగ (సంగారెడ్డి), కె.నర్సమ్మ (మెదక్), స్వర్ణ (నిజామాబాద్), బి.స్వప్న (యాదాద్రి భువనగిరి), శారద (వనపర్తి), త్రివేణి (కొమురం భీం) ఎన్నికయ్యారు.

పద్మ

జయలక్ష్మి

'తెలంగాణ సమగ్ర సాహిత్య చరిత్ర' ప్రజలకు కరదీపిక : మంత్రి శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ - కల్చరల్

అన్ని రంగాల ప్రజలకు తెలంగాణపై అవగాహన కలిగించే 'తెలంగాణ సమగ్ర సాహిత్య చరిత్ర' కర దీపిక అని పర్యాటక సాంస్కృతిక శాఖా మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలోని మంత్రి కార్యాలయంలో మంగళవారం సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరి గౌరీశంకర్‌తో కలసి మంత్రి 'తెలంగాణ సమగ్ర సాహిత్య చరిత్ర' గ్రంథాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 715 పేజీలతో అకాడమీ విశేష కృషి చేసి ఈ గ్రంథాన్ని అందుబాటులోకి తెచ్చిందని అభినందించారు. గొప్ప పరిశోధనాత్మక గ్రంథమని, ప్రతి ఇంట్లో ఉంచుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. జూలూరి గౌరీ శంకర్ మాట్లాడుతూ.. ఈ గ్రంథంలో 50 మంది ప్రముఖ రచయితలు, తెలంగాణ పూర్వ పాలకుల నుంచి మలి దశ తెలంగాణ ఉద్యమం వరకూ గ్రంథంలో నిక్షిప్తం చేశారని తెలిపారు. గత పాలకులు తెలంగాణ సాహిత్యాన్ని, కవులను నిర్లక్ష్యం చేసారని ఆవేదన వ్యక్తం చేశారు. సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ మామిడి హరికృష్ణ, అధికారుల సంఘం నాయకులు మామిళ్ల చంద్రశేఖర్, కవి కోట్ల వెంకటేశ్వర రెడ్డి, విమర్శకుడు కెపి.అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ధరణి పోర్టల్‌లో సమస్యలను పరిష్కరించండి: సీఎం కేసీఆర్‌కు చాడ లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ధరణి పోర్టల్‌లోని సమస్యలతోపాటు లొసుగులను పరిష్కరించాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సర్వేనెంబర్ల వారీగా డిజిటల్ సర్వే చేపట్టాలని సూచించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావుకు మంగళవారం ఆయన లేఖ రాశారు. సాదాబైనామాలకు ధరణి పోర్టల్‌లో ఆప్షన్ ఇవ్వాలని తెలిపారు. మీసేవలో అపరిష్కృతంగా ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. గతంలో పట్టాపై ఆధార్‌కార్డులాంటివి అనుసంధానం కాకపోవడం, సంబంధిత సాంకేతిక సమస్యల వల్ల సన్నచిన్న, నిరుపేద రైతులు వాస్తవసాగుదార్లు రైతుబీమా, రైతుబంధు తీసుకోలేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వాటిని సరిచేయాలని తెలిపారు. భూప్రక్షాళన కార్యక్రమంలో వాస్తవ పట్టాదారులకు బదులుగా ఇతర వ్యక్తుల పేర్లు పట్టాదార్లుగా నమోదయ్యాయని వివరించారు. వాటిపై ప్రభుత్వం చర్యలు తీసుకుని ధరణిలో ఒరిజినల్ పట్టాదార్ల పేర్లను నమోదు చేయాలని కోరారు.

రాజకీయ లబ్దికోసమే పీఎం కిసాన్ పథకం

- రైతులను మోసం చేస్తున్నది : కేంద్ర బీజేపీ సర్కారుపై పల్లా విమర్శలు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజకీయ లబ్దికోసమే పీఎం కిసాన్ పథకాన్ని తెచ్చిందని రైతు బంధు సమితి చైర్మెన్, ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి విమర్శించారు. అందుకే క్రమంగా లబ్దిదారుల సంఖ్యను తగ్గిస్తున్నదని చెప్పారు. తద్వారా ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. రైతులకు కేంద్రం ఏ ఒక్క మంచి పని చేయలేదని విమర్శించారు. మంగళవారం హైదరాబాద్ అసెంబ్లీ ఆవరణలోని టీఆర్ఎస్ఎల్పీ రాష్ట్ర కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఎం.ఎస్.ప్రభాకర్, ఎమ్మెల్సీలు బసవరాజు సారయ్య, కసిరెడ్డి నారాయణ రెడ్డితో కలిసి పల్లా విలేకర్లతో మాట్లాడారు. మొదట పీఎం కిసాన్ లబ్దిదారుల సంఖ్యను 11.5 కోట్లుగా గుర్తించిందన్నారు. ఇప్పుడు మధ్యప్రదేశ్‌లో ఏకంగా 99 శాతం,ఛత్తీస్‌ఘడ్‌లో 94 శాతం మందిని తగ్గించిందని విమర్శించారు. దాదాపు అన్ని రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. మహారాష్ట్రలో గత ఆరునెలల్లో 1,800 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు. మోడీకి లేఖలు రాసి మరీ రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు సాగు చట్టాల రద్దు చేసి రైతులకు క్షమాపణ చెప్పిన మోడీ అప్పుడు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. కనీస మద్దతుల ధర కమిటీలో ఆర్ఎస్ఎస్‌కు చెందిన వారినే నియమించారనీ, వారికి రైతు సమస్యలపై అవగాహన లేదని విమర్శించారు. రైతు పోరాట సమయంలో మోడీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. అందుకే మరో పోరాటానికి రైతులు సిద్ధమవుతున్నారని కేంద్రాన్ని హెచ్చరించారు. సంయుక్త కిసాన్ మోర్చా ఆందోళ నలకు టీఆర్ఎస్ మ ద్ద తు ఉంటుందన్నారు.

కాంటిజెన్సీ వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలి

- వాటర్ ట్యాంక్ ఎక్కి వర్కర్ల ఆందోళన

నిరసన తెలుపుతున్న వర్కర్‌లను కిందికి దింపుతున్న పోలీసులు

నవతెలంగాణ-కొత్తగూడ

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్టల్‌లో పనిచేస్తున్న కాంటిజెన్సీ వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపారు. దాంతో మండలకేంద్రంలో ఉద్రిక్తత నెలకొంది. సమాచారం తెలుసుకున్న పోలీసులు వాటర్ ట్యాంక్ ఎక్కిన హాస్టల్ వర్కర్స్‌ను కిందికి దింపే ప్రయత్నం చేశారు. సుమారు రెండు గంటలపాటు నిరసన తెలిపిన వర్కర్లు పోలీసుల సూచనలతో నిరసన విరమించారు. ఈ సందర్భంగా డైలీ వర్కర్స్ సంఘం జిల్లా అధ్యక్షులు సౌందర్య మాట్లాడుతూ.. తమను పర్మనెంట్ ఉద్యోగులుగా గుర్తించే వరకు దశల వారీ పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కొంతమంది అధికారులు ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టిస్తూ తమ సమస్యలను విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి డైలీ వైజ్ వర్కర్లకు బేషరతుగా ఉద్యోగ భద్రత కల్పిస్తూ డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ, గూడూరు, గంగారం మండలాల డైలీ వైజ్ వర్కర్లు పాల్గొన్నారు.

స్పోర్ట్ మోడల్ స్కూల్‌లో ఫుడ్ పాయిజన్..

- అస్వస్థతకు గురైన విద్యార్థులు
- ఆస్పత్రికి తరలింపు
- అధికారులపై మంత్రి సత్యవతి రాథోడ్ ఆగ్రహం

నవతెలంగాణ-కొత్తగూడ

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలోని గిరిజన స్పోర్ట్స్ మోడల్ స్కూల్ విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురయ్యారు. వివరాల్లోకి వెళితే.. గిరిజన స్పోర్ట్స్ మోడల్ పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం ఆదివారం చికెన్‌తో భోజనం పెట్టారు. భోజనం చేసిన విద్యార్థులకు సాయంత్రం నుంచి వాంతులు, విరేచనాలు అయ్యాయి. ఈ విషయాన్ని ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్‌లకు చెప్పడంతో ఇబ్బందిపడుతున్న విద్యార్థులకు హాస్టల్లో ఉన్న మాత్రలు ఇచ్చారు. సోమవారం సైతం ఇదే పరిస్థితి ఏర్పడటంతో ఈ విషయాన్ని అధికారులు బయటికి పొక్కనివ్వలేదు. కాగా మంగళవారం విద్యార్థులకు విరేచనాలు ఎక్కువకావడంతో హుటాహుటిన ఉపాధ్యాయులు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు తరలించారు. స్పందించిన వైద్యాధికారి ముక్రం విద్యార్థులకు వైద్యం అందించారు. ఈ ఘటనపై గిరిజన, స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క స్పందించారు. కలెక్టర్, అధికారులు, వైద్యులతో ఫోన్‌లో మాట్లాడి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే పాఠశాలకు చేరుకుని ఫుడ్ పాయిజన్‌కు కారణాలు, అక్కడి పరిస్థితులను సమీక్షించాలని ఆదేశించారు. ములుగు ఎమ్మెల్యే సీతక్క పాఠశాలకు చేరుకుని విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

ఇంటి నిర్మాణానికి ఐదులక్షలివ్వాలి

- ప్రజాసంఘాలఐక్యవేదికనాయకులడిమాండ్
- ఎమ్మార్వో కార్యాలయాల ఎదుట ధర్నా

నవతెలంగాణ-ఎల్బీనగర్

ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న వారికి ఇల్లు కట్టుకోవడం కోసం ఐదు లక్షలివ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు మంగళవారం హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ మండల ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ జయశ్రీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ.. అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న వారికి, ఇంటి స్థలం ఉన్న వారికి నిర్మాణం కోసం రూ.ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందుకు ఎమ్మార్వో స్పందిస్తూ.. సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంధం మనోహర్, క్షౌర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చెన్నారం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మల్కాజిగిరి ఎమ్మార్వో ఆఫీస్ ముందు కూడా నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ శ్రీదేవికి వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా కమిటీ నాయకులు, మల్కాజిగిరి మండల ప్రధాన కార్యదర్శి బంగారు నర్సింగరావు, కేపీఎస్ జిల్లా అధ్యక్షులు కృపాసాగర్, ఐద్వా మండల కార్యదర్శి బి.మంగ తదితరులు పాల్గొన్నారు.

ICICI Home Finance | కార్పొరేట్ ఆఫీసు: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి టవర్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి (తట్టు), ముంబయి-400059, ఇండియా.

బ్రాంచ్ ఆఫీసు: సరయు ప్లాజా, షాపు నెం.2-10-874/2/సి, మొదటి అంతస్తు, వడ్డేపల్లి గ్రామం, సుబేదారి, బ్యాంక్ కాలనీ, హన్మకొండ, వరంగల్, తెలంగాణ-506001.

(రూల్ 8(6) నియమం చూడండి)

స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్), రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు ప్రొవిజన్‌తో చదవగల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ